ఆంధ్రపత్రిక ✱ సారస్వతానుబంధం

1953 సం॥ సెప్టెంబరు 20-వ తేదీ, ఆదివారము

—కథానిక:

"నెక్లేసు నాన్నా!"

శ్రీ ఆర్. యం. కొండపల్లి

అదో చిన్న మేడ. అక్కడే యిద్దరు పిల్లలాడుకుంటున్నారు, ఏ పేరో మనిరాగాలు తీస్తూ. వీధిసుమ్మంలో నుంచి వచ్చిన వెంకన్న చిన్నమ్మాయి యెత్తుకొని ముద్దాడుతూ "ఏం పద్మమ్మగారూ! అక్కయ్యగారితో ఆడుకుంటున్నారా?"

"అదికాదు వెంకన్న తాతా! మరేం నువ్వేం డబ్బు తెచ్చిస్తే, నాన్న నాకూ అక్కాయికీ నెక్లేసులు చేయిస్తా న్నారు. . తెచ్చావ ?"

"ఈ ఏడు కాదమ్మగారూ! వచ్చే యేడు చేయించుకుంటే బావుంటుంది

"ఎప్పుడూ యింతేనా? నాన్నిలా నువ్వుకూడా చెప్తుంటావు! అయితే నన్ను దింపు!" అని బుడ్డ మూతి పెట్టింది పద్మ

"దిగకపోతే పద్దా! వెంకన్న తాతదగ్గర పోవద్దూ!" అని అంది కమల

"కష్ట సుఖాలు మీకేం తెలుస్తయి బాయిజా! ఈ ఏడు పంటలు పండితే నా డబ్బులూ చ్చేవి వచ్చే ఏడు బాగా వానలు పడి. పంటలు బాగా పండుతయి అప్పుడు మరింత డబ్బొస్తుంది. అప్పుడేం. అన్నీ కొనుక్కోవచ్చు."

"నువ్వు అబద్ధాలు చెప్తావ్ ఎప్పుడూ నువ్వుంటే? అని అంది కమల.

"పద్దమ్మగారూ! బాబుగారుండా లా యింట్లో?"

"నాన్నా! నాన్నా! వెంకన్న తాత వచ్చాడు రం!" అని కేక వేసింది పద్మ

సీతారామయ్య ఆవూరిలో పేరు బడ్డ ఆసామి అప్పు పొప్పులంటూ యిచ్చేందుకుగానీ; మంచిచెడ్డలు పరిచ్చారం చేసేందుకుగానీ, వాళ్ళ తాత ముత్తాతలంతా కొబ్బరిచెట్టుమీద అర్జించిన ధనంతో పెద్దకాయలయ్యారు. సీతారామయ్య అలా వేధనం ప్రోగు చేసేవాడు. వెంకన్న వారి పొలాలు కౌలుకు తీసుకొని పండించే రైతు "ఏం? వెంకన్నా భోంచేసావా?" అని అన్నాడు సుమ్మంలోకి వస్తూ.

'ఆ భోజనమయింది బాబూ! మరొక లకొలిచి పోయేందుకు వచ్చాను బాబూ!'

'కొలిపించి గా దెలకు పొయ్యక పోయావా?"

'నాన్నా! వెంకన్న తాత వచ్చిం తీర్వాతే చెయిస్తానంట వే నెక్లేసు. మరి వచ్చాడుగా!'అని అందిపద్మ్మ'

'ఉందూ! చెయిస్తా నంటినిగా! చేయిస్తానులే?'

'బాబుగారూ! తుమించాలి యీ మాట వావలంటూ లేక పంటలు బాగా దెబ్బతిన్నయి పగానికిపగం పంట వచ్చేసరికి దెవుడు దిగినంతి పనయింది? ఈ మారయినా వానలు కురిస్తే కొరవ చెలించుకుంటాన్నా బాబూ!'

'ఆలాగే లే వెంకన్నా! వానలు కురవక పంటలు పండనిదానికి నువ్వేం చెస్తావ్ ? దీనికొరకు కరైదుటే? సరేలే కలిచి వెళ్లు'

'కాలం పూరిగామారింది బాబూ! కాకిపిల్లలు గూళ్లు దిగితే వాన వస్తుం దని నమ్మకం వుండేది మా వాయవా వాళ్లకు ఈ మారదేం కర్మో గా నీ కాకిపిల్ల దిగి నాలేదూ? పూరులు చెసినా లేదు'

'కాలం కొద్దుమ్మాకన్నా మారింది అంతా ప్రపంచంలోని మా నవుల హృదయాలు మారినై, కావీ అందరూ ప్రపంచం మారింది! కాలం మారిం దంటారు! అదంతా ఓపిచ్చి నిజంగా మారింది మానవుల మనస్సులు, వాటి భావాలు, వూహలు వారిని చూచి ప్రపంచం తన సైనర్గిక స్వరూపాన్ని కూడా మార్చుకుంటుందేమో! నిజానికి కాలం మారేదుంది ?'

'అవును బాబయ్యా! నిజమే వీళ్లలో ఐశ్యం వుంటే ఎప్పుడో వానలు కురిసేవి! పంటలూ పండేవి .. ..వెళ్లొస్తా బాబయ్యా! ఈ మారైనా బాగా వానలు కురిసి పంటలు పండితే.. .. ' అంటూ సుమ్మం దిగి వెళ్లుతాడు వెంకన్న

అమాయకుల హృదయాలెప్పుడూ దైవ్యంతోనే వుంటయి కష్టకాలం లో వారి హృదయాలు మంచు పర్వతాల్లా కరిగిపోతయి! ఆలోచింపలేని అమాయకుల హృదయాల కావందం కలించేవి విశోదాలే పాయం సమయాల్లో షికారు వెళ్లేవాడు సీతారామయ్య పిల్లలతో, పిలలాటపాటలంటే అతినికెంతో మక్కువుచ్చిట్లు అతిని జీవితమంతా వారి ఆటపాటలతో నే గడిచిపోతుందని ఆశించి ఆనందించె అమాయకుడు సీతారామయ్య, పదిఒడుగు కలే మంది మలయానిల తాకిడికి పిల్లలేవో కూపరగాలు తీస్తూ ఏదో ఆడుకుని వేవారు విసువు విరామం లేకుండా వారి ప్రశ్నలకు జవాబులివా, వారితో పాటు గంతులేస్తూ హృదయాన్ని ఆనంద పరచుచు నే వాడు. అది ఆలపిపోయిన పిల్లల్ని ఎత్తుకొని యింటికి తీసుకొచ్చేవాడు.

పద్మకాకోయేడు, పద్మకు కమలకు వాలుగండ వార సర్దొచ్చినప్పుడెల్లా నెక్లేసు సంగతి ప్రస్తావన చేస్తుంటే వారు, 'ఈ ఏడు తిప్పక చేయిస్తా నంటూ మెల్లగా మూడేండు గడిపాడు సీతారామయ్య

లక్ష్మి సీతారామయ్య భార్య ఇంట్లో వున్నంతికాలం భార్యాభర్తల హోరాటాలే చిన్నతనంలో పిల్లలకు వివాహం చెయ్యాలని మారాం పేపేది లక్ష్మి, ఏ విషయమైనా చెప్పగానీ, ఆ విషయం మాత్రం ప్రస్తావన చెయ్యా వద్దని శేవాడు సీతారామయ్య

'అవుపిల్ల తెదిగొస్తుంటే యింకా పెండ్లి విషయం ఆలోచింపక కూర్చొ నేది మీరొక్కరేలావుంది మన వంశంలో యింతవరకూ చిన్నతనంలో నే వివాహాలు చేసే అలవాటు .'

'ఇప్పటినుండి యీ అలవాట్లు మానెయ్యాలి కారణం? కాలం మారింది .. ఇదుగో! ఒక్కమాట చెప్తున్నా! పిల్లలకిప్పుడెల్లా పెళ్ళి చెయ్యను .. ముమ్మాటికి చెయ్యను.. కావాలంటే నువ్వే యింట్లో పెండ్లి చేసుకో'అంటూ వచ్చేవాడు సీతారామయ్య.

'ప్రతిదానికి మొండిపట్టు తెలిసే వుందిగా. నా కెందుకు? మీకు తెలియదా ఏం?' అని అంటూ మూతి తిప్పుకొని వెళ్ళేది లక్ష్మి!

ఇంతిలో నే పిల్లలొచ్చేవారు.

'ఏంనాన్నా! నెక్లేసు చేయిస్తా నంటినే? ఎప్పుడూ! మరి' అని అడిగేది కమల.

'మీ అమ్మే! నీకు పెండ్లి చెయ్యమంటుంది? అప్పుడే కొనిస్తే'

'ఛా'! నాన్నా! అప్పుడెందుకు' అని అలిగేది కమల.

'మరి నా కెప్పుడు చేయిస్తావు నాన్నా?'

'నీకు పెళ్ళప్పుడే?'

'మరయితే పెండెప్పుడునాన్నా!'

'రేపే' అంటూ ఎత్తుకొని ముద్దు పెట్టుకునేవాడు పద్మను

* * *

'ఏమోయ్ సీతారామయ్య! ఏం పిలల్ని పెట్టుకొని ముద్దాడుతున్నావు . అవునూ నీకేం పనుంది ' అంటూ వీధి సుమ్మంలోంచి లోపలకువచ్చాడు రంగయ్య

'రా! రంగయ్యబావా! ఏంటి విశేషాలు!' అన్నా! మామయ్య కాళ్లకు నీళ్లు తెచ్చివ్వు అని అన్నాడు కమలతో సీతారామయ్య

'ఆ! యిప్పుడు నీళ్లెందుకు బస్సు వేళయింది అవసరంగా వెళ్ళాలి ఆ మరిచిపోయా యీ యేడు మగ్గాలు బాగా వచ్చాయా!

'అబ్బే! పంటలంటూ పండితేనా! అసలు చినుకుపడితే ఒట్టు రెతులు బుటుకేం చెస్తారు?'

మీకు కొంతి కాకపోయినా కొంత యినా వచ్చాయి మాకు పొతిగా పండలేదు . ఈ యేడు తిండిలేక మూడిపోవాల్సి వస్తుంది ఏలా గడుస్తాయో రోజులు' ఏమీ అర్థం కావడం లేదు... పరేగానీ అవసరంగా ఓ పదివేలు కావాలోయ్ జరూరుండి అడిగాను లేదనకుండా యివ్వాలోయ్!'

'అలాగే బావా తీసుకెళు!

రంగయ్య ఓ లక్షాధికారి కాకపోయినా మంచి ఆస్తుంతే ఆసామే వడ్డీ వ్యాపారంలో దిట్ట తాను చేబదులంటూ తెచ్చి పడేల కిస్తూంతేవాడు లేదనకుండా! అలా చెప్పి కాగితం వ్రాసియిచ్చి డబ్బు తీసుకెళ్లాడు రంగయ్య,

'నాన్నా! డబ్బొచ్చిన తర్వాతి నెక్లేసు చేయిస్తాను యిప్పుడు డబ్బు లేదంటే పోరంగయ్య మామయ్యకేలా యిచ్చావ్ మరి! అని అంది పద్మ

'వారికివ్వవయితే వస్తయి మాకు నెక్లేసుకయితే వెంకన్న తాత తెచ్చిస్తే చేయిస్తానంటావు ... మగయితే వెంకన్న తాత పుత్తిరం వ్రాయి డబ్బు తెస్తాడు' అని అంది కమల.

'వెంకన్న తాత త్వరలోనే వస్తాడుగా ఈ మారు బాగా వానలు కురిసేలావుంది మరింత డబ్బు తెస్తాడు రాగానే చేయిస్తా! ఏం?

'అబద్దాలు చెప్తున్నావ్ ?

'లేదు తిల్లి నిజంగా చేయిస్తా!'అని అందుకున్నాడు పద్మను ఒక్కముద్దు పెటమ్మా'

'ఆహా! నెక్లేసు చేయిస్తే ముద్దు పెడతా!"

'నిజంగా చేయిస్తాను గా' అని ముద్దు పెట్టుకున్నాడు పద్మను.

కాలచక్ర వేగ సుధికైంది కోజులు సెలలు అనుక్షణంలోనే గడిచిపోతున్నట్లున్నయి రైతులకు చేతినిండా పని, తిలెత్తి సుబ్బువంక చూచువారు క్షణక్షణం కాకిగూళ్ళ వైపు చూచే వారు పెద్దవాళ్ళు, వానలు కురిస్తే పంతిర్పణలు చెస్తామనుకునే వారెందరో

ఆ వాట్ల సాయంత్రం వదితీరానికి వెళ్ళాడు సీతారామయ్య పిలలతో పిల్లలాటలలో నిమగ్నులయ్యారు. వారి ఆటలను చూస్తూ ఏవో ఆలోచించుకుంటున్నాడు. నవ్వుకుంటున్నాడు సీతారామయ్య

ఆకాశాన్ని ఆవరించినయి నలని కారు మబ్బులు, నీలమాగర్జనలాంటి పురుముల శబ్దం కర్ణభేరులను బద్దలు చేస్తున్నయి ప్రశాంతంగానే ప్రపంచమైపోతోంది వదిమాత్రం

'నాయనా! యింటికి వెళ్దామా! అంటూ పిల్లల్ని తీసుకొని బయలు దేరాడు.

పన్నని చినుకులతోనే మెల్లగా గడిచిపోతున్నయి రోజులు పంటలు బాగా పండినయి మొక్కలు కంకుల భారాన్ని, మొయ్యలేక వాలిపోయి రైతుల హృదయాలతో ఆనందం ఆసాముల హృదయాలకు వికసించిన ఓ ఆశాజ్యోతి

సూర్యభగవానుడు పశ్చిమాద్రివందు కున్నాడు మెలమెలగా అనంతి ప్రపంచాన్ని తన బాహువులలో కందుకుంటూన్నది చీకటి ప్రకృతి వాతావరణం ప్రశాంతమయింది

భోజనాలయినయి. పిల్లలతో సీతారామయ్య మేడపైకి వెళ్లాడు

'నాన్నా! నెక్లేసు ఎప్పుడు చేయిస్తావ్?' అంది పద్మ

'ఓ వారం రోజుల్లో వెంకన్న తాత డబ్బు తీసుకొస్తాడు అప్పుడు తిప్పక చెయిస్తా! పడుకోతల్లీ! అని అన్నాడు సీతారామయ్య'

'నిజమేనా! నాన్నా!'

'నిజమే తల్లీ!'

ప్రశాంత వాతావరణం క్షణంలో నే అంతులేని భయంకరమైన ఉరుములు మెరుపులతో నిండింది వారంరోజుల నుండి విడువలేదు వర్షం రైతుల హృదయాలకు మరలా ఓ వేదన కలిగింది పాపంవల్ల, ఆ భయంకరశబ్దంలో సీతారామయ్య కేవో పిలుపులు వినబడినై క్రిందికివచ్చి తలుపు తీశాడు

'ఏం? వెంకన్నా తడిసిపోతూ యిప్పుడు వచ్చావేం? అని అడిగాడు ఆదుర్దాతో.'

'మీరింకా యిక్కడే వున్నారా బాబూ! వది పొంగుతూంది అందరూ మూటముల్లే కట్టి వెళ్లిపోతున్నారు బాబూ! పదండి మనం వెళ్దాం'

సీతారామయ్య బుర్రలో వయాగి రావలె ప్రవహిస్తోన్నయి ఆలోచనలు, నిర్జీవయ్యాడు

'నిజమేనా వెంకన్నా !

'అబద్దాలాడుతానా! బాబుగారూ! త్వరగా వెళ్లాలి!

ఊ! బయలుదేరండి! అవసరమైన కాగితాలు, నోట్లు తీసుకోండి బాబూ ఎక్కడికైనా వెళ్లాం!

'మేడపైన పిల్లలున్నారు, వెళ్లి తీసుకరా!'.. ... వెంకన్న మేడపైకి వెళ్లాడు

సీతారామయ్య, లక్ష్మి అవసరమైన వన్నీ మూటగడుతున్నారు

'బాబూ! చూచారా! నీళు లోపల కొస్తున్నయి యింకా ఆలస్యమా! పదండిబాబూ!

మెల్లగా యిల్లువదిలారు వెంకన్న పద్మను నెత్తి పైకెక్కించుకొన్నాడు కమలను సీతారామయ్య యెత్తుకున్నాడు లక్ష్మి మూట చేతిబట్టింది నీటి వురవడి హెచ్చింది లోతిధికమయింది పాదాలు భూమిపై నిలవడం లేదు

'లక్ష్మీ! జాగ్రత్త! అని అన్నాడు సీతారామయ్య ఎవేవో ఆలోచనతో పడెక్కిన బుర్రతో ఏవో మాట్లాడుతూ ఆడుగు వేస్తున్నాడు

'వెంకన్న తాతా! డబ్బు తెచ్చావా నాన్న నెక్లేసు చేయిస్తానన్నావు'అని అంది పద్మ.

'అలాగే తిలీ! రేపు చేయించుకుందాం!

'నువ్వూ నాన్నలా అబద్ధా లాడుతావు!'

'అయ్యో! లేదుతిల్లీ నిజమే'

వెంకన్న కాళ్ళు తేలిపోతున్నయి నీటివురవడికి నిలువలేక పోతున్నాడు ధైర్యం పేడిపోయింది నలువైపులా నీరు సముద్రంలావుంది కాళ్లు వడికి పోతున్నయి పోయిన ధైర్యం మరలతెచ్చుకుంటున్నాడు 'బాబూ! జాగ్రత్త' అని అన్నాడు ధైర్యంతో నే ఓ అలమిడిగూలంగా విస్తరించి వెంకన్న శరీరం ఎదుర్కోలేక పోయింది ఒరిగిపోయాడు. 'నాన్నా!' నానా! అంది పద్మ.

కంగారెత్తి పోయాడు సీతారామయ్య, 'లక్ష్మీ! కమలను తీసుకో! వెంకన్నను లేవదీస్తానంటూ కమలను భార్య కందించాడు

'నాన్నా! త్వరగారా! చలి వేస్తుంది

'వస్తున్నా తిల్లీ! వస్తున్నా!' అంటూ ముందు కడుగు వేసాడు

'అబద్దా లాడుతున్నావ్! నెక్లేసు చేయిస్తానని.. యిప్పుడు అబద్దాలాడుతున్నావ్ ?"

'లేదుతిలీ' వస్తున్నా! అన్నాడు గదిద ప్వరంతో మెల్లగా రెండడుగులు వేశాడు నిర్దాక్షిణ్యంగా ఓ అలవిసిరింది ఆ అలే పద్మజాడను కప్పివేసింది వెంకన్న జాడేలేదు

సీతారామయ్య బావురుమన్నాడు 'పద్మా!' అని ఓ కేక వేశాడు ఏవో అనవసరపు ఆలోచనలతో, పలుకొస్తున్న గుక్కలతో

'ఏమండీ?' అని కేక వేసింది లక్ష్మి

(6-వ పేజీ చూడుడు)

నా యూరప్ యాత్ర: స్విట్జర్లాండ్

శ్రీ అత్యం కృష్ణమోహన్

లండన్ నుండి యూరప్‌లోని ముఖ్య ప్రధాన నగరాలన్నింటికి డైరెక్టు రైలేయిను వున్నాయి. లండన్ బ్రిటిష్ దీవులలో నుండటం కారణం చేత యిక్కడినుండి యూరోప్‌లోని యే ఇతర దేశానికి వెళ్లాలన్నా సముద్రం మీద కొంతి ప్రయాణం తప్పదు అందువల్ల ఈ రైళ్లల్లోని ప్రయాణీకులను ఈ దేశంనుండి ఇతర దేశాల రేవులకు చేర్చడానికి బ్రిటిష్ రైల్వేవారు స్టీమర్లు కూడా నడుపుతున్నారు. లండన్‌లో బయలుదేరిన ప్రయాణీకులు రైలు పై బ్రిటిషు రేవు చేరేసరికి ఈ స్టీమర్లు అక్కడ వచ్చివుంటాయి ఈ స్టీమరుల మీద ప్రయాణం కొద్దిగంటలమాత్రమే పడుతుంది. యిలాంటి ప్రయాణాలకు తగినట్లుగా యీ స్టీమరు ప్రత్యేకం నిర్మించబడాయి యీ స్టీమరు గమ్యస్థానం చేరగానే అక్కడ మళ్లీ రైలు సిద్ధంగా వుంటుంది ఈ ప్రయాణీకులను తిరిగి తీసుకుపోవడానికి.

బ్రిటన్‌లోని రైళ్లల్లో "పుల్ మన్ కార్స్" అని వుంటాయి యివి మన దేశంలోని "రిస్టారెంట్ కార్స్" లాగుంటాయి అయితే మన దేశంలో "రిస్టారెంట్ కార్"లో ప్రవేశించడానికి ప్రత్యేక రసుమువుండదు కాని యీ దేశంలోని 'పుల్ మన్ కార్'లో ప్రయాణం చేయడానికి ప్రత్యేక రుసుం చెల్లించాలి ఈ రుసుం చెల్లించినవారు తమ ప్రయాణ సమయాన్నంతా అదే పెట్టెలో గడపవచ్చు యిల్లా ప్రత్యేక రుసుం చెలించని ప్రయాణీకులకుతినుబండారాలు వగైరా వారి పెట్టెలోనే పరభరా చేయబడుతాయి

యూరోప్‌లో నేను చూచిన యే దేశంలోని రైళ్లల్లోనూ యెంత దీర్ఘ ప్రయాణం చేస్తూవున్నా నిద్రించడానికి రైల్వేవారు చేసిన ఏర్పాటులేదు- ఆ రైళ్లన్ని కూర్చోవడానికి మాత్రమే వీలుగా నిర్మించబడ్డాయి. ప్రయాణంలో నిద్రించదల్చిన వారు "స్లీపింగ్ కార్" టికెట్ కూడా కొనుక్కోవాలి. యీ "స్లీపింగ్ కార్సు" (నిద్రించడానికి వుపయోగించే పెట్లు) థామస్ కుక్ వాగన్ లే కంపెనీలవారు నడుపుతున్నారు మన ప్రయాణానికి కొనుక్కున్న టికెట్ ననుసరించే యీ స్లీపింగ్ కారులో కూడా టికెట్ తీసుకోవాలి—యిందులోకూడా మూడు తరగతులున్నాయి యీ పెట్టెలన్ని వేరువేరు గదులుగా చేయబడి వుంటుంది మొదటి తరగతి గదిలో ఒకటే పరుపువుంటుంది. రెండవతరగతి గదిలో రెండు, మూడవతరగతి గదిలో మూడు పరుపులు వుంటాయి ఏ హోటల్‌లో అయినా వుంటే మనకు ఎన్ని సౌకర్యాలు వుంటాయో అన్ని సౌకర్యాలు యీ రైలులోకూడా వుంటాయి— శీతాకాలంలో లోపల వెచ్చగా వుండడానికి హీటర్లు, చన్నీళ్లు, వేడినీళ్లు, వచ్చే కుళాయిలు, బాత్ బేసిన్, అందులో సబ్బు, తువ్వాళ్లు, మంచినీళ్ళ కూజా, గ్లాసులు, అద్దంవగయిరాఅన్నీ వుంటాయి. మంచి పరుపులు, తలగడెలు, కప్పుకోడానికి రగ్గులు, పక్కపై అమర్చబడి వుంటాయి. చదువుకోవడానికి వీలుగా తలవద్ద ఒక లైటు, పుస్తకాలు పెట్టుకోడానికి ప్రక్కన ఒక పంచికూడా ఏర్పరచబడి వుంటాయి యిందులో ప్రయాణం చేసేవారి సహాయార్థం ఆ పెట్టెలో ఒక వెయిటర్ కూడా వుంటాడు,మనం ఆరయిల్లో ప్రవేశించగానే మన టికెట్లు, పాస్ పోర్టు వగయిరా తీసుకుని తనవద్దవుంచుకుంటాడు యీ రయిలు సాధారణంగా రెండుమూడు దేశాలు దాటిపోతూవుంటాయి ప్రతి దేశం ప్రవేశించబోయే ముందు, ఆ దేశం వదిలేయందు మన పాస్ పోర్టు సామానులు, ఆ దేశపు కస్టమ్ ఆఫీసర్లు పరీక్షిస్తూ వుంటారు రాత్రి సమయాల్లో మనకు నిద్రాభంగం జరుగకుండా యీ పరీక్షలన్నీ యీ వెయిటర్ పూర్తి చేయించేస్తూ వుంటాడు అంతా నిద్రించే రాత్రి సమయంలో ప్రయాణీకులకు ఏవిధమయిన హాని, నష్టం కలుగకుండా యీతడు చూస్తూ వుంటాడు మన గమ్యస్థానం చేరగానే టికెట్లు, సామానులు వగైరా లిరికి మనకు వప్పగిస్తాడు యూరోపు ఏ ముఖ్యనగరంనుండి మరొక ముఖ్య నగరం చేరాలన్నా సాధారణంగా 10, 12 గంటలకు మించిపటారు రాత్రి ప్రయాణం యింతి సౌఖ్యంగా వుంటూ వుండటంవల్ల, రాత్రిళ్ళు ప్రయాణం చేస్తే వాకు పగలుసమయం మరొకచోట పనిచేసుకోవడానికి కలసి వస్తూ వుండడంవల్ల, ఒక వూరునుండి మరొక వూరు నేను సాధారణంగా రాత్రిళ్లు ప్రయాణం చేస్తూ వుండేవాడిని

లండన్ నుండి స్విట్జర్లాండ్‌లోని బ్యాంక్ నగరానికి నా ప్రయాణం కూడాను యిదిగాక యీ దేశంలోని యితర ముఖ్యనగరాలు యీ దేశంలోని రాజధాని నగరమైన "బెర్న్", "బేల్", "జెనీవా", "లాసన్", యీ నగరాల్లో ఒక్కొక్కదాని జనాభా యించుమించు ఒక లక్ష మొదలు లక్షన్నరవరకు వుంటుంది—అంటే మన కాకినాడ, రాజమండ్రీలతో పోటీపోయేటన్నమాట అయితే యే నగరంలో చూచిన ట్రాములు, బస్సులు, రైలిఫాను మొదలైన ఆధునిక సౌకర్యాలు దక్కటి బిల్డింగులు, తీర్చి నిర్మించబడ్డ రహదార్లు వగైరా వుండటంవల్ల యీ నగరాలు ఎంతో పెద్దవన్నట్లు మనకు కనుపిస్తాయి

స్విట్జర్లాండుకు సహజసంపత్తి బహుతక్కువ దేశంలో ఖనిజాలుగాని ధాన్యాలుగాని తగినంతి లేవు. వ్యాపారం పెద్దగా చేసుకోవడానికి ఆళరుకు సముద్రతీరమైనా లేదు అన్నీ యితర దేశాలనుండి దిగుమతి చేసుకోవలసిందే అయినా, ప్రస్తుతం అమెరికాకంటే యింకొక ధనవంతమయిన దేశం యిదే అమెరికన్ డాలరులు ఎంతి విలువో కనీసం అంతి విలువా స్విస్ ఫ్రాంకుకు కూడా వుంది. దీనికి కారణం ఎక్కువ తెలివి తేటల మప యోగించి చేయబడిన అతి విలువైన సునిశితపు వస్తువుల కన్నింటికో వీరు యితర దేశాలకు ఎక్కువగా ఎగుమతి చేయగల్గడమే స్విస్ గడియారంలేని స్థలమే ప్రపంచకంలో లేదు! అందులోను ఎంతో ఆకర్షణీయమైన అనేక రకాల తరకాల గడియారాలను వీరు సృష్టిస్తూ వుంటారు—ప్రస్తుతం వీరు తయారుచేస్తూవున్న చేతిగడియారాల్లో టైమేకాక తిథివారం కూడా చూచుకోవచ్చు! యింకా కొన్ని చేతిగడియారాలు అలారం కూడా కొడుతున్నాయి.

యిక్కడి ప్రజలను చూడగానే "అంతి ధనవంతమయిన దేశంలోని ప్రజలు యింతి నిరాడంబరంగా వుండగలరా" అనిపిస్తుంది. యూరప్‌లో మొట్టమొదటి "చేకప్", "పిక్నిక్" వేసుకొని ఆడవాళ్ళను మొట్టమొదటిసారిగా యిక్కడే చూచాను యితర దేశాల్లో ఎంతి పర్యాటకుల్లో సహితం చేకప్, పిక్నిక్ లేని ఆడవాళ్లను చూడటం జరుగదు స్త్రీలు, పురుషులు కూడ తమ అలవాట్లలోను వేషభూషల్లోను ఎంతో నమ్రతి కనపరుచు చేస్తూవుంటారు. అంతేకూడా చాలాకష్టపడి పనిచేస్తూ వుంటారు-మన దేశంలోని కర్షక కుటుంబాలు పరలోకే యీదేశంలో కూడా భార్య, భర్త, పిల్లలు అంతా కలిసి తమ పొలంపై పని చేసుకుంటూ వుండటం నేను బహుసామాన్యంగా చూస్తూ వుండేవాడిని అయితే, వీరి ఆదాయం చాలాఎక్కువ అవడంవల్ల, ఈకర్షకులు తమ స్వంతికొరుపై తమ పొలానికి వెళ్లారు! సంతృప్తితోను, విపరీతమైన సుఖంతోను, ఆరాటాలు లేకుండాను తిరిగేస్తూవున్న ప్రజానీకాన్ని ఇక్కడి మనం చూడగలం అందువల్ల నే కాబోలు ఎన్నిరకాల భాషలు మాట్లాడుతూవున్నా ప్రజలలో రాజకీయానికి సంబంధించిన అభిప్రాయభేదాలు అరుదు ప్రజలలో ఎంతి భక్యతి, దేశభక్తి లేకపోతే ఇంతి చిన్నరాజ్యం అయివుండికూడా స్విట్జర్లండు ప్రపంచ యుద్ధాల్లో తిటస్థరాజ్యంగావుండి నెగ్గగలదు! దేశంలోని జనాభా 47 లక్షలేఅయినా, దేశంలో పూర్తి మిలటరీ శిక్షణలుపొందిన ప్రజలు 10 లక్షలున్నారు-అయినా సైనిక దళాలేమీ గవర్నమెంటు ఆధ్వర్యంలో లేనేలేవు ఇక్కడి వయస్సులచ్చిన ప్రతి పురుషుడు సైనిక శిక్షణను పొందితీరాలి కొంత శిక్షణను పొందిడం పూర్తి అయ్యాక ప్రతివ్యక్తి పొలుపు మూడు వారాలు చొప్పున సైనికశిబిరాల్లో గడపాలి యిందుకుగాను గవర్నమెంటు వారికి కొంతి భత్యం మాత్రమిస్తుంది అందువల్ల దేశంయొక్క సొమ్ము విపరీతంగా ఖర్చు అవసరపరిచ లేకుండా ఇంతి ఎక్కువ సైనికబలాన్ని ఈ దేశం నిర్మించుకోగలిగింది

స్విట్జర్లండుకు ఇంకొక గొప్ప ఆస్తి దాని సహజ సౌందర్యం ఈ సౌందర్యాన్ని చూచి ఆనందించడానికి ప్రపంచకంలోని ప్రతి వ్యక్తి కుతూహల పడుతూవుంటాడు ఒకజ్యూరిక్ నగరంలో క్రితం వేసవిలో వచ్చిన ప్రయాణీకుల సంఖ్య రెండులక్షలకు మించదట! స్విట్జర్లండులో సగంభాగం "ఆల్ప్స్" పర్వతాలు ఆక్రమించుకున్నాయి మంచుతో కప్పబడ్డఆపర్వతాలు, మధ్యమధ్య ఆ పరస్సులు, ఆ నిర్మలవాతావరణంవల్ల అందుకనే విశ్రాంతి నిమిత్తం సెలలతరబడి స్విట్జర్లండులో గడుపుతూవుంటారు బహుఅందంగా నిర్మించబడ్డ చక్కటి రోడ్లు అతివ్యరితంగా ప్రయాణం చేసే రైళ్లు, ఎన్నో వేల అడుగుల ఎత్తువరకు పర్వతాలమీదకు తీసుకువెళ్ళగలిగే ఆ "పర్వతాల యినుపదార్లు"(Mounten railway), త్రాళ్లపై యింకా పైకి తీసుకువోయే ఆ 'కాబిన్" స్విట్జర్లండులో మన ప్రయాణాన్ని మరింతి ఆహ్లాదకరంగా చేస్తూవుంటాయి దేశంలోని పున్నతమయిన పర్వతి శిఖరాలు మొదలు, లోయిలలోని చక్కని సరస్సుల వరకు ప్రయాణీకుల అంగుబాటులోకి తేబడ్డాయి—ఏ మాత్రి పయినా

(6-వ పేజీ చూడుడు)



"ఇంటర్ లాకెన్" గ్రామం.

మంచు పైకి వాకలు.

"ఇంగ్ ఫ్రా" పర్వత శిఖరం; "ఆలెష్" హిమనానువు

రెండుమహానగరాలు

అమ్మకమునకు సిద్ధముగా నున్నది!

మూలం: చార్లెస్ డికెన్సు

అది ఒక వైభవోజ్వల మహాయుగం—వల్లకాటి అధ్వాన్నశకం; వెల్లివిరిసిన విజ్ఞానం—బ్రహ్మజెముడులా అజ్ఞానం; ఆశాకుసుమాలు పుష్పించిన అమధుర వసంతం — నైరాశ్యపు చలిగుబుళ్లు యీ చుకున్న శిశిరాస్యం; సర్వసంపత్సమృద్ధి—సర్వతోముఖ క్షేమం; సూక్ష్మంగా చెప్పాలంటే—నేటి పరిస్థితికి నకలుగా వుంది నాటి పరిస్థితి.

అలాంటి కల్లోలదినాలలో లండన్ పారిస్ నగరాలను రెంటినీ పెనవేసుకుని సాగిన ప్రణయబలిదాన గాథ! ఆంగ్ల నవలా ప్రపంచ నిర్మాత చార్లెస్ డికెన్సు ప్రతిభా సంపత్తులు వెల్లివిరిసిపోయిన "టేల్ ఆఫ్ టూ సిటీస్" అనే 'క్లాసికల్' నవలకు అనువాదం.

అనువాదకులు:

శ్రీ తెన్నేటి సూరి

ఆంధ్ర పచిత్ర వారపత్రికలో సీరియల్‌గా వెలువడిన ఈ రచనను యిప్పుడు గ్రంథరూపంలో అందజేస్తున్నాం.

వెల: రు. 3/-లు. పోస్టుఖర్చు ప్రత్యేకం

ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు-1

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

సెప్టెంబరు 20 వ తేదీ మొదలు 26 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి-బుధులు (కన్య) కుజ-శుక్రులు (సింహం) గురువు (మిథునం) శని (తుల) రాహువు (మకరం) చంద్రుడు 20 రాత్రి 11 గం. 37 ని వరకు (మకరం) 22 రాత్రి 11 గం 20 ని వరకు (కుంభం) 24 రాత్రి 10 గం 26 ని వరకు (మీనం) 26 రాత్రి 11 గం. 3 ని (మేషం)

శాశ్వంతర గ్రహయోగములు

20 శుక్ర-గురు 22 శుక్ర-శని (త్రికోణం) 25 రవి-రాహు (వక్రపంచమం) శుక్ర-రాహు (షడాష్టకం)

మార్కెట్టు (ధరలు) మార్పులు

పండి-బంగారము లూ-కాటన్ (జరీల్లా) కొనదలచిన వాయిదా వ్యాపారాలు 28 సాయంత్రం 4 గం వరకు స్వల్పలేటులో యుంటవి. తదుపరి వారాంతంవరకు ఎగుడుదిగుడులతో కూడియుండి మందంకైపు మొగ్గుగా యుండును 28 సాయంత్రం వరకు కొన్న అమ్మడం తర్వాత అమ్మకొనడం మంచిది.

మీ లగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వ పాదం)

ఈవారంలో రవి-బుధ-శుక్రులు అనుకూలురు. రాజకీయ సంఘ వ్యవహారాలలో ప్రవేశంకలవారికి మాట చెల్లుబడి పెరుగుతుంది ప్రతికూలవర్గం లోనివారికిల్లాకూడా కొన్ని స్వకార్యాలు సాధించుకోగలుగుతారు. ఆరోగ్యము కిందటివారంలో కన్న మేలుగాయుండుతుంది. ప్రయాణాలవల్ల శ్రమా-విసుగూ కలిగినా లాభదాయంగా ఉంటుంది. విద్యార్థులు గట్టి మొదలైన (ఉష్ణం వల కలిగిన) వాటలో బాధపడతారు. ఖర్చు చేయడంలో కొంత జాగ్రత్త అవసరం. 20 మొదలు 24 వరకు కొత్త వారితో స్నేహం. గొప్ప వారి సహాయం.

వృషభం (కృత్తిక, 2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో గురు-శుక్ర-శనులు అనుకూలురు. ఉద్యోగ సంఘ వ్యవహారాలలో ప్రవేశంకలవారికి మాట చెల్లుబడి పెరుగుతుంది ప్రతికూలవర్గం లోనివారికిల్లాకూడా కొన్ని స్వకార్యాలు సాధించుకోగలుగుతారు. ఆరోగ్యం కూడా మేలుగాయుంటుంది ఇతరులతో కలిసి చేసిన (ఉమ్మడి) వ్యాపారాలలోనుండి డబ్బు చిక్కుతూ క్రమేణ 22, 23 ప్రయాణ పరిష్కారాలకు మంచిది.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో కుజ- శుక్ర- శుక్రులు అనుకూలురు శుభాశుభబలం సమానంగాయుండడంవల్ల కుటుంబ పరిస్థితులు కిందటివారంకన్న మేలుగా యుండవని సమయానికి కొంతలేకపోయింది. పరిచయుల సంఖ్య పెరుగుతుంది. కుటుంబంలోనివారికి అలంకరణవస్తువులు కొనటం- శుభ సంతోష కార్యాలలో పాల్గొనడం ఏర్పడుతుంది కాని కోర్టు వ్యవహారాలూ-సంఘంలో కీచీలూ వదలవు వారాంతంలో ప్రయాణ పరిష్కారాలూ పెట్టుబడులూ ఎదురవడం మంచిది

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో రవి-శుక్రులు అనుకూలురు ఆదివారంలో వ్యయ సంచార గురువులవల్ల మీకు కలిగే అపకారం కూడా యుండదు. కొలేయం సరిగా పనిచేయక పొడవంటల పైత్యప్రకోపం కొంచెం ఎక్కువగా యుంటుంది. వ్యాపారవృత్తుల్లో పోటీపడడం మంచిదికాదు. ఆర్థిక చిక్కులు వారాంతానికి కొంత పడులుతవి. విద్యార్థులకు చదువుకు ఆటంకాలు ఎక్కువ. స్పెక్యులేషన్ పెట్టుబడులూ ప్రస్తుతం ఆపండి

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో గురు-శుక్ర-శనులు అనుకూలురు స్వల్ప శుభాధిక్యతతో కూడిన మిశ్రమ ఫలితాలే ఈవారంలో అగపడతవి. కొన్ని వ్యవహారాలపట్ల సమయానుకూలంగా తీవ్రతను ప్రదర్శించవలసి వస్తుంది. లేకపోతే మీకు కార్యభాగానుకూలము కలుగదు ఆర్థికంగా కొంతశ్రమమీద విజయంపొందుతారు. వారాంతంలో బద్ధకం- నిరుత్సాహం.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో శుక్రుడుమాత్రం అనుకూలుడు- మీకు ఆరోగ్యాన్ని గురించి ఎంతైనా భేదపడవలసిన యుంటుంది. అనేక ఆలోచనవల్ల మనస్సు నకు నెమ్మదియుండదు ఆర్థికంగా కొంత తొందరలు పెరుగుతవి మీకు మనస్సును ఎంత అదుపులోయుంచుకుంటే అంత మంచిది బాహాటంతో కూడిన ఏ వ్యాపార వ్యవహారాలకూ దగవద్దు. ఇతరుల చలహాలను పాటించి జాగ్రత్తలు మొదలగునవి చేయవద్దు 21,22 లో ప్రయాణానికి మాత్రమే యత్నానికి కొంతమంచిది.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో కుజ-గురు-శుక్రులు అనుకూలురు మీకు ఆరోగ్యాన్ని గురించిన తొందరలు కూడా వరకు తగ్గుతవి. కుటుంబ ఆర్థిక పరిస్థితుల్లోకూడా కొంత మంత్రిప్రతికలుగుతుంది తలపెట్టిన ప్రతిప్రయత్నములోనూ మిత్రులూ-పరిచయులూ సహకరిస్తారు. సంఘ వ్యవహారాల్లో గౌరవం పెరుగుతుంది 22 తర్వాత తలపెట్టే ప్రయాణాలూ వృత్తిమార్పులూ పెట్టుబడులూ లాభం కలవు

వృశ్చికం (విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో రవి బుధ కుజులు అనుకూలురు. వైజ్ఞానికంగా ఆర్థికంగా సాంఘికంగా మీరు తలపెట్టే ప్రయత్నాలు సానుకూలం అవుతుంది ఆరోగ్యంకూడా మేలు గా యుంటుంది వారమధ్యంలో ఒక మిత్రుని గురించిన ఆందోళన కొంత కలుగుతుంది ఇంతవరకూ పేచీలుగా కనపడిన వరాసీ వ్యవహారాలు పరియైనదారికి రానవలవు వారాంతంలో శుభ వార్తా శ్రవణం పాడు సందర్భం

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, 1 వ పాదం)

ఈ వారంలో రవి బుధ గురు శుక్రశనులు అనుకూలురు. ఆరోగ్యం మేలుగాయుంటుంది ఇరుగు పొరుగు పరిస్థితులు ఉత్సాహాన్ని పెందకలవు సత్సాంగత్యం కలుగుతుంది ఎక్కువ కాలాన్ని సద్వినియోగపరచుకోవడం మొదలైన మంచి మార్గాలలో జరుపుతారు ఉద్యోగ సాకారీల్లో అభివృద్ధి మార్గ వలున్నవి. ప్రయత్నం వృధాపోదు వ్యాపారవృత్తులకు అభివృద్ధి పరచే ప్రయత్నాలు సముఖంగా యుంటవి 26 ఆరోగ్యం బాగు.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2, పాదాలు)

ఈ వారంలో కుజుడు మాత్రం అనుకూలుడు కాని ముఖ్య గ్రహబలం మీకూ ప్రతికూలంగా యున్నదనే చెప్పవచ్చు అన్ని ముఖ్యవ్యవహారాలకూ దూరంగా యుండి గమనిస్తు యుండడంవల్ల కార్య సిద్ధి మైనంతవరకూ వ్యవహారపేచీలూ కలహాలూ శ్రేయస్సు సంజేహాలూ చాలావరకు తప్పించుకోగలవు. ఆరోగ్యం కూడా చాలావరకు అనుకూలురు ఉన్నతో సమానమైనది మరొకటి లేదనేది మీకు ఈవారంలో అర్థమౌతుంది గత అనేకమాసాలుగా మీకు వృత్తి యుద్యోగాలలో కలిగిన క్రమకు తగిన ఫలితం చూస్తారు. బంధు వ్యవహారాలలో కూడా తగిన ప్రయోజనం అగపడుతుంది తలపెట్టే శుభ పుణ్యకార్యాలు కలిసివస్తవి. ఆరోగ్యంకూడా మేలుగాయుంటుంది ఇతరులతో కలిసి చేసిన (ఉమ్మడి) వ్యాపారాలలోనుండి డబ్బు చిక్కుతూ క్రమేణ 22, 23 ప్రయాణ పరిష్కారాలకు మంచిది.

మీనం (పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు ఆర్ద్ర) పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో కుజ- శుక్ర- శుక్రులు అనుకూలురు శుభాశుభబలం సమానంగాయుండడంవల్ల కుటుంబ పరిస్థితులు కిందటివారంకన్న మేలుగా యుండవని సమయానికి కొంతలేకపోయింది. పరిచయుల సంఖ్య పెరుగుతుంది. కుటుంబంలోనివారికి అలంకరణవస్తువులు కొనటం- శుభ సంతోష కార్యాలలో పాల్గొనడం ఏర్పడుతుంది కాని కోర్టు వ్యవహారాలూ-సంఘంలో పేచీలూ వదలవు వారాంతంలో ప్రయాణ పరిష్కారాలూ పెట్టుబడులూ ఎదురవడం మంచిది

పంచవర్ష ప్రణాళిక - ప్రజల విద్య

"హ్యూమనిస్ట్"

కౌశలశాలీయుంగానో, ప్రమాదకరమైన పరిస్థితుల్లో జరిగే కొన్ని సంఘటనలు వినా మిగిలిన చరిత్రకారుల పరిణామం వున్నది ప్రమాదాలుగా భావించబడే సంఘటనలకు కూడా అంతర్గత కారణాలూ, పరోక్షకారణాలూ వుండి తీరుతవి అటువంటప్పుడు ప్రజల అభివృద్ధికి తయారుచేయబడిన పంచవర్ష ప్రణాళికపట భారతీయ సాంఘిక మాపిందవలసినంతి పుత్సాహం చూపించలేక పోతున్నారు? ప్రజల సహకారంలేనిదే ప్రణాళిక సక్రమంగా అమలు జరగదని ప్రణాళికా రచయితలు పేర్కొన్నారు. ప్రజలు ప్రణాళిక అమలుజరిపే కార్యక్రమంలో ఎందుచేత సహకరించలేక పోతున్నారు? తమ అభ్యుదయ బాధ్యతకై తయారుచేయబడిన ప్రణాళిక పట్ల ప్రజలకు ఎందుచేత శ్రద్ధలేక పోతున్నదనే అనే విషయాలను గురించి ప్రజలలో వివేకవంతులు, ప్రభుత్వం కొంచెం తీరిగ్గా ఆలోచించాలి దరిద్రతగతి ఒక పరిణామం కనుక దేశంలోని ప్రజలలో ప్రతి ఒక్కరినీ పంచవర్ష ప్రణాళిక సంతృప్తిపరచలేక పోవచ్చు కాని మెత్తింమాద ప్రజలలో ఎక్కువమందిని ప్రణాళిక ఉత్సాహపరచి వుండవలసింది మరి అటువంటిది ఎందుకు జరగలేదు జరగలేదనడానికి ప్రధాని నెహ్రూ ప్రభృతులు ఇటువల అనేక సందర్భాలలో ప్రణాళికపట్ల ప్రజలు శ్రద్ధవహించాలని వుద్బోధించడమే నిదర్శనం. కనుక ఈ విధాన, నిస్పృహలకుగల కారణాలు పరిశీలించి తిన్నవారణకు కృషి చెయ్యడం ప్రజాస్వామ్యంపట శ్రద్ధాసక్తులుగలవారి ప్రధాన కర్తవ్యం

రాజకీయ స్వాతంత్ర్యం

కరువుకాటకాలతో, బంధనలతో బాధపడుతున్న సామాన్య రైతాంగానికి బ్రిటిష్ పరిపాలకులు జైలులో గలిగిన జాతీయ ప్రభుత్వం ఏర్పడిందనువల్ల కలిగిన ప్రయోజనమేమిటో అర్థంకాలేదు రాజకీయ స్వాతంత్ర్యంవచ్చినా పాంక్షిక వ్యవస్థలలో గాని సమాజవ్యవస్థలో గాని మార్పురాలేదు. ప్రజలు సంతృప్తిపొంది జారి పృజజాతీత్రకళకిని వినియోగంలోకి తీసుకువచ్చే వ్యవస్థలు నెలకొనలేదు అందువల్ల పరయోజనవాదానికు హక్కు అమలులోకి వచ్చిందన్నా, ప్రజలు ఉత్సాహపడకపోవడం ఇటి నిరాశకు ప్రధాన కారణం

బ్రిటిషు పరిపాలకులకో జాలలో ముఖ్యంగా గత అరశతాబ్దంలో దేశంలోని కీకిహమర్మాలన్నీ జాతీయోద్రేక సహకారంవల్ల ఇంకపోయాయి. ఎంతసేపటికి ప్రస్తుత ప్రభుత్వాన్ని తొలగించడానికి మార్గమే మిటనే విషయంగురించే అహర్నిశలు ప్రజలు జాతీయ జాయకులు ఆలోచించారు. ఆఆలోచనక్రమంగా వారికి ఒక అలవాటుగా పరిణమించి పరిపాలనా కార్యక్రమం తిమ బ్యాధిన మైతే చేయవలసినపనులను గురించి పరిశీలిత పద్ధతిలో ఆలోచించే తావాతు వదిలించింది అంగుచేత బ్రిటిషు పరిపాలకులు వదలిపోయిన పరిపాలనా యంత్రాంగాన్ని అలవి అలవిగాత్పులతో నడిపించక తప్పనిపరయింది. కొనాదిపరిపాలనపై దొలగి జాతీయ ప్రభుత్వం నెలకొన్నదనే విషయం ప్రజలలో తీసుకురావలసినంతి మార్పు తీసుకురాలేక పోవడం నేటి నిరాశా నిస్పృహలకు రెండవకారణం.

ప్రజాస్వామిక సమాజోద్ధారణ విధానం ఈ జీవితి విధానం గురించి ఈ వాదు ప్రణాళిక రచయితలూ ప్రయోగం చేస్తున్నారు పరిశోధనాలయాలలో జరిగే శాస్త్రీయ ప్రయోగాలకు ఈ సాంఘిక ప్రయోగానికీ తేడా వున్నది ఈ విషయం పరిపాలకులు రాజకీయ నేతలు గమనించాలి శాస్త్రీయ ప్రయోగాలంటే సమ్మకం లేకను కాదు శాస్త్రీయ ప్రయోగాలు ప్రజాస్వామికానికి పనికిరావనికాదు కాని, ఈ ప్రయోగాలలో మనం ఉపయోగించే వినిర్దిష్ట పదార్థాలు, సాంఘిక ప్రయోగమైన ప్రజాస్వామ్య ప్రయోగంలో మనం వ్యవహరించ వలసిందే ఉజీవ వ్యక్తులతో సైన్సులో చేసే ప్రయోగంలో ఒక ప్రయోగం విఫలమైతే కలిగేనష్టం అంతా చెప్పకోతగ్గంతే వుండదు కాని పంచవర్ష ప్రణాళికలని ప్రయోగం విఫలమైతే ఒకజాతి విపరీతంగా అనేక విధాల నష్టపడుతుంది ఈ విషయం అటు ప్రణాళికా రచయితలూ, ఇటు దాని అమలుజరిపే పార్టీలు సమావేశాలవేవాయిదా వేస్తారని వాదించవచ్చుకాని, ఈసమ్మేళన సమావేశాలకు నిబంధనావలి వీలైనంతవరుకు గా వుండడ మవసరం ఏ పదిమంది సమావేశం యేర్పాటు చేయాలని సూచించినా సమావేశం జరిగయేర్పాటుండాలి ఇంతికూ యది ప్రజలపరిపాలనకు సంబంధించిన విషయం. ప్రజలే పరిపాలన నెరపుకునే పద్ధతి కనుక ఇందులో మొదట కొన్ని పొరపాట్లు జరిగినా, తుదకు ప్రజాస్వామ్యమే అమలులోకి వస్తుంది కనుక వచ్చే నష్టమేమీ లేదు ఎవరూ బాధపడవలసిన అవసరంలేదు పనులు త్వరగా కావని దిగులుపొంద నవసరంలేదు ఆశయం ప్రజాస్వామిక మైనప్పుడు దీని సాధనకు నిశ్చెనలేమీ లేవు ప్రజల ప్రవర్తనే దానికి రాజబాట ప్రజల వివేకాభివృద్ధే దానికి అంగరక్షకు ప్రజల అనుభవమే సూర్యదర్శి

ప్రజాస్వామిక పరిపాలన పట్ల ప్రజల విశ్వాసం కల కొంతమంది వ్యక్తులు ఈ కార్యక్రమం ఆచరణలో పెట్టడానికి పూనిక వహించాలి ప్రజలలో ప్రస్తుతం ప్రబలివున్న నిరాశా, నిస్పృహలను ప్రక్రమపంథాలోకి మార్చి వారికి కావాల్సిన సామర్థ్యాలను దేశాభివృద్ధి కార్యక్రమాలలో వినియోగించ గలగాలి

కొన్ని చిక్కు సమస్యలు

పాశ్చాత్యదేశాలలో ప్రజాస్వామికంగురించి ప్రయోగాలు జరిగాయి అవలైన ప్రజాస్వామిక ప్రభుత్వము నేది ఆచరణ సాధ్యంకాదని వారు నిర్ణయించుకొని ఏదో ఒక రకమైన ప్రజాస్వామ్య పరిపాలన నెరపుకొంటున్న దేశాలలో మన దేశంలో ప్రజాస్వామిక ప్రభుత్వం నెలకొల్పాలని ప్రయత్నిస్తున్నామని గ్రహించాలి

ఈవాదు ప్రజాస్వామిక ప్రభుత్వాలకు మార్గదర్శకాలని మన మనుకొంటున్న బ్రిటిష్ అమెరికాల పంగతే కొంతవరకు పరిశీలిద్దాం. అమెరికాలో ఒకసారి ప్రెసిడెంట్ ఎన్నికయిన తరువాత, అవసరమైతే ఆ ప్రెసిడెంటును కాంగ్రెసు "ఇంపీచ్" చేయవచ్చునే కాని, ఆయనసమీదనిర్వాహకత్వం ప్రకటించేఅవకాశంలేదు కాని ప్రెసిడెంటును ప్రజలే నేరుగా యెన్నుకోలేరు. ఇంగ్లండులో ఎన్నికలు ఎప్పుడైనా జరగవచ్చు నిర్ణీత గడువుకు ముందుగానే ఎన్నికలు జరగాలని పార్లమెంటు నిర్ణయిస్తే ఎన్నికలు జరిగి తీరుతవి. ప్రధాని మీద ప్రతి పక్షంవారు అవిశ్వాసం ప్రకటించవచ్చు

ఇంతకూ ఈ ప్రజాస్వామిక పరిపాలన అనేదానిని మొట్టమొదట పూనించినవారు అనాటి సమాజపరిస్థితులనుబట్టి ప్రజలే ప్రత్యక్షంగా పరిపాలన నెరవు కోవాలన్నారు ఆనాటి సమాజాలు ఇదివరకంతే పెద్దవిగా వుండేవికావు ఈవాదు కనిపిస్తున్న సమస్యలు ఆవాదు సమాజంలో లేవు కనుక ప్రస్తుత సమస్యల కనుగుణమైన మార్గాలను అనుసరించడం నేటి రాజకీయ నేతల కర్తవ్యం

ప్రణాళిక అనేది ఒక పార్టీకు సంబంధించింది అయితే దేశంలో ప్రజలందరు దాన్ని బలపరచాలనడంలో అర్థంలేదు అలాకాక ప్రజలందరికీ సంబంధించింది ప్రణాళిక అయినప్పుడు ఎవరో కొందరుమంది అధికారం చెలాయించే పద్ధతి అనులలోనున్న రాజకీయ పార్టీలు ఒక ప్రణాళిక తయారుచేసి ఇది సర్వలోక నివారణే అనడం సబబుకాదు ఎవరో ఒకరు ఈపనికి పూనుకోవాలి కనుక యేకో అధికారంలోకి రావడం సంభవించింది కనుక మేము ఈ ప్రణాళికను తయారు చేశామనే వాదనలేకపోతేలు ఆ వాదన సంగీతరించి నా కూడా పార్టీ ఆధిపత్యాలనుదాటి ప్రణాళిక గురించి ప్రజలలో విరివిగా ప్రచారం చేసి, ప్రజల స్వచ్ఛంద సహకారం కూడ కూడగట్టుకు రవలసిన అవసరం కనిపిస్తుంది అయితే దేశానికి జరిగిన మేలంతా మాపార్టీవల్లనే జరిగిందని వారించడం మొదలెడితే, ఆ పార్టీమే ఈపనికూడా ఎందుకు చెయ్యరాదు, ఇందులో మేము పాల్గొనవలసిన అవసరం ఏమున్నది అని వాదించే హక్కు ప్రజలకుంటుంది. కనుక నిర్లిప్తంగా, నిష్కామంగా ప్రజలు సహకారంతో పనిచెయ్యగలిగిన కొత్త రాజకీయదృక్పథం కావాలి అప్పుడే ప్రజాస్వామిక సంప్రదాయమునపరించి యాపాందించబడినపంచవర్ష ప్రణాళిక అమలుజరిగి అవకాశం వుంటుంది

వ్యక్తిస్వాతంత్ర్యం, ప్రజాస్వామికం అనే మాటలను పదేపదే వాడినంతమాత్రాన ప్రజలలో ఉత్సాహంరాదు వ్యక్తిసత్వాలు మంజూరుచేశామని ఉపన్యాసాలు చేసినంతమాత్రాన ప్రజల నుత్సాహపరచలేము గ్రామ గ్రామాన ప్రజల చైతన్యం పెంపొందించే విద్యాప్రచార కేంద్రాలు నెలకొల్పి మహాల్‌లో చెల, గోడలు, స్థంభాలు, ఒక మోటారుకారు, పుష్పలకూజాలు మంచాలు, కుర్చీలుఅన్నీ మంచుతో నిర్మింపబడ్డవే! దీనికి ఇంకా వాలుగు వందల అడుగుల పైన ఒక అబ్జర్వేటరీ నిర్మింపబడింది ఈ వాలుగువందల అడుగులు పైకియెక్కడానికి పర్వతాన్ని చిలువుగాలిచి అందులో ఒక లిఫ్టునిర్మింపబడింది ఈ అబ్జర్వేటరీలో ఉన్నతి ప్రాంతాలలోని భౌతిక పరిస్థితుల పరిశీలన (High altidereserch) జరుగుతూ వుంటుంది. ఈ ఎత్తుపయోక్కి చుట్టూరావున్న పర్వతశిఖరాలను, మంచు మైదానాలను చూస్తూవుంటే, ఇదియెత్తువరకు మన దేశపు పర్వతాలపైకి ఎక్కవలసిన స్థితి మన పడవలసినచ్చే క్రమ గుర్తుకు వచ్చింది!

స్విట్జర్లండునుండి నేను ఫ్రాన్సుకు ప్రయాణం చేశాను స్విట్జర్లండులోని సౌమ్యుకు ఎంత దూరమో అంత తక్కువ విలువతో, ఫ్రాన్సులోని సౌమ్యుకు అంత తక్కువ విలువ స్విట్జర్లండులోని ప్రజలు ఎంత నిరాడంబరులో ఫ్రాన్సులోని ప్రజలు ఆడంబరాన్ని అంతా ముఖ్యంగా ఎంచుతారు స్విట్జర్లండుకు, ఫ్రాన్సుకు అంతా భేదమే మాకు వచ్చే వ్యాసంలో ఫ్రాన్సును గురించి వ్రాస్తాను.

మద్రాసు విద్యాప్రణాళిక

శ్రీ జె. సి. కుమారప్ప

మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి' ఆ రాష్ట్రములో అమలులోనున్న ఎలిమెంటరీ విద్యావిధానమును కూర్చుటకు ఇటీవల దృఢనిశ్చయులై యున్నారు ఈ స్కీమును గురించి 'గైడ్ బుక్' అనే పేరుతో మద్రాసు విద్యాశాఖచే తయారుచేయబడి, సమాచార శాఖ డైరక్టరుచే ప్రచురింపబడింది. ఈ విషయమును గురించి విద్యావేత్తలే గాక, భావి పౌరుల అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి పౌరుడుకూడా శ్రద్ధతీసుకోవాలి ఈ విధానాన్ని రూపొందించినవారు దీని ప్రాధాన్యతను గుర్తించి చేసిన విద్యావిధానముతో పోల్చి, ప్రజలను మభ్యపరచదలచుకున్నారు. ప్రస్తుతమంలో నే, ఈ రెండు విద్యావిధానాలను ఒకదాని పరసన మరొకదాన్ని ఉంచితే, సున్నము, వెన్నెల వలె ఉంటవని పాఠకులను హెచ్చరిస్తున్నాము.

పేసిక్ విద్య బాలునియొక్క మేధస్సును, వ్యక్తిత్వాన్ని విస్తృతి పర్చుటకు, అభివృద్ధిచేయుటకు ఉద్దేశించబడినది. దానికోసరు బాలుర, బాలురపై ఉపాధ్యాయుల వ్యక్తిత్వప్రభావములను జాగ్రత్తగా పరిశీలించాలి అంటే వారిద్దరిమధ్య సన్నిహిత సంబంధం ఉండాలి. ఒక ఉపాధ్యాయునికి ఎంతో తక్కువమంది విద్యార్థులుంటే, మన ఆశయం అంతిభాగా నెరవేరుతుంది.

మద్రాసుస్కీముద్వారా సాధించదలుచుకొన్నది దీనికి పరస్పరవిరుద్ధం వారు ప్రచురించిన కరపత్రములో 20 పేజీలో 6 వ ప్రశ్నకు ఇచ్చినసమాధానమునుబట్టి, యీ విషయం స్పష్టమవుతుంది బాలుర వ్యక్తిత్వ సర్వతోముఖ పురోభివృద్ధిని సాధించుటలేదు, పరిశ్రమ! బడ్జెటులో విద్యకై కేటాయించబడిన ధనాన్ని వీలయినంతో హెచ్చుమంది బాలురకు వినియోగించుటమే దీని ఉద్దేశ్యమని బయట పడుతుంది ఇది మంచికృషిని చూపించుటమేగాక, నేటి ప్రజాస్వామ్యంలో ప్రచారానికి చాలా ఉపకరిస్తుంది.

ఈ స్కీమును అమలు పరచడంలో శ్రీ సి రాజగోపాలాచారి ఎంతేగ్రత విద్యావేత్తగా కాకుండా రాజకీయ వేత్తగా పనిచేస్తున్నాడు.

వారు బాలుర విషయంలో అవలంబించవలసిన ప్రధాన సూత్రాన్ని గుర్తించటంలేదు. బాలుడు ప్రపంచ వాస్తవిక విషయాలను చూచి, దిగ్భ్రమచెందక, తమంతట తామే పరిష్కరించ